క్లుప్తంగా

బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలి



విద్యార్థి తల్లిదండ్రులతో మాట్లాడుతున్న ఎంఈవో రవీంద్రనాథ్

బుచ్చినాయుడుకండ్రిగ: విద్యాహక్కు చట్ట ప్రకారం బడిఈడు పిల్లలు తప్పనిసరిగా బడిలో ఉండాలని ఎంఈవో రవీంద్రనాథ్ తెలిపారు. ఆయన శనివారం కాటూరు గిరిజన కాలనీలో బడి ఈడు పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడి పాఠశాలలో చేర్పించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య అందిస్తున్నట్టు తెలిపారు. పిల్లలకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు, యూనిఫాం, బెల్ట్, నోట్‌బుక్స్, డిక్షనరీ, బూట్లు, సాక్సులు అందజేస్తున్నట్టు పేర్కొన్నారు. పిల్లలను బడికి పంపితే ప్రభుత్వం ప్రోత్సాహకం కింద అమ్మ ఒడి పథకం కింద తల్లికి రూ.14 వేలు ఇస్తోందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విద్యాసామగ్రి పంపిణీ



విద్యాసామగ్రి అందజేస్తున్న స్వాతి

ఏర్పేడు: మండలంలోని కుక్కలగుంట, పెనుమల్లం, రావిళ్లవారికండ్రిగ ప్రభుత్వ పాఠశాలల్లో స్ఫూర్తి ఫౌండేషన్, ఆధ్వర్యంలో శనివారం విద్యా సామగ్రి పంపిణీ చేశారు. పాఠశాలల్లోని 65 మంది విద్యార్థులకు నూతన దుస్తులు, పలకలు, నోటు పుస్తకాలు, బ్యాగులు, సోలార్ లైట్లు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో స్ఫూర్తి ఫౌండేషన్ డైరెక్టర్ స్వాతి, మధురిమ, తేజోవతి, ప్రజాప్రగతి ట్రస్ట్ మండల కన్వీనర్ చంద్రశేఖర్, ఉపాధ్యాయులు బాలాజీ, జగన్నాథం, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

ఏర్పేడు: మండలంలోని బండారుపల్లి పంచాయతీ పరిధి మన్నసముద్రంలో ఆదివారం మధ్యాహ్నం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి, ఎంపీడీఓ గిడ్డయ్య శనివారం సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి, తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి హాజరవుతారని వివరించారు. ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు హాజరుకావాలని చెప్పారు.

ప్రమాదంలో శ్రీసిటీ ఉద్యోగికి గాయాలు

నాగలాపురం: మండలంలో శనివారం ప్రమాదంలో శ్రీసిటీ ఉద్యోగి గాయపడ్డాడు. పోలీసుల కథనం మేరకు.. ఎస్.ఎస్.పురం గ్రామానికి చెందిన మహేష్(32), దేవకుమార్(34) బైక్‌లో శ్రీసిటీలో పనికి బయలుదేరారు. అదే సమయంలో సత్యవేడు నుంచి నాగలాపురం వెళుతున్న ఆర్టీసీ బస్సు వడ్డిపాలెం వద్ద ఢీకొంది. దేవకుమార్ తలకు తీవ్ర గాయాలయ్యాయి. అతన్ని నాగలాపురం పీహెచ్‌సీకి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చదువుతో విజ్ఞానం



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ప్రధానోపాధ్యాయుడు నిర్మల్‌కుమార్

ఏర్పేడు: చదువుతో విజ్ఞానం లభిస్తుందని ప్రధానోపాధ్యాయుడు నిర్మల్‌కుమార్ అన్నారు. మండలంలోని బండారుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఎఫ్ఏ-2 పరీక్షల్లో టాపర్లకు బహుమతుల ప్రదానోత్సవం చేశారు. పరీక్షల్లో టాపర్లకు బహుమతులు అందజేసి మిగిలిన విద్యార్థులు పోటీపడి చదివి టాపర్లుగా నిలవాలని సూచించారు. సుబ్రమణ్యం, నాగభూషణమ్మ, ద్వారకనాథ్‌రెడ్డి, ఉమామహేశ్వర్, రాధాకుమారి, వెంకటేష్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



డాక్టర్ గౌరినేని రమాదేవిని సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

రేణిగుంట: మండలంలోని కరకంబాడీ అమరరాజ విద్యాలయంలో శనివారం పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా అమర ఆస్పత్రి ఎండీ గౌరినేని రమాదేవి హాజరయ్యారు. పూర్వ విద్యార్థులంతా కలసి ఆమెను ఘనంగా సత్కరించారు. అమరరాజ వ్యవస్థాపకులు గల్లా రామచంద్రనాయుడు ఇక్కడ 1995లో పాఠశాలను స్థాపించి నాణ్యమైన విద్యను అందిస్తూ ఎంతో మంది ఉన్నతికి కృషి చేశారని గుర్తు చేసుకున్నారు. తమ తోటి మిత్రులతో కలసి ఆనందంగా గడిపారు.

నాగలాపురం: మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ అపరంజి రాజు



నారాయణవనం: మహిళకు కంటి అద్దాలు అందజేస్తున్న వైద్య సిబ్బంది



బుచ్చినాయుడు కండ్రిగ: ఎమ్మెల్యే ఆదిమూలంకు వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు



సురక్ష శిబిరం.. పేదలకు వరం

- సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం
- ఉచితంగా ఏడు రకాల పరీక్షలు చేసి, మందుల పంపిణీ
- వైద్య శిబిరాలన్నీ విజయవంతం

బుచ్చినాయుడుకండ్రిగ : ప్రభుత్వం అమలుచేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదలకు వరమని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తెలిపారు. ఆయన శనివారం నీర్పాకోట గ్రామ సచివాలయ పరిధిలోని ఎస్టీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ప్రజలకు కళ్ల అద్దాలు పంపిణీ చేశారు. వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ఒక్క పైసా ఖర్చు లేకుండా ఉచితంగా 7 రకాల వైద్య పరీక్షలు చేసి మందులు, కళ్ల అద్దాలు అందజేస్తున్నట్టు తెలిపారు. ఏదైనా పెద్ద చికిత్స అవసరమైతే వైద్యులు రోగులను వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ కింద పెద్ద ఆస్పత్రులకు రెఫర్ చేస్తారని తెలిపారు. అనంతరం పీహెచ్‌సీ వైద్యాధికారి దివాకర్ ఆధ్వర్యంలో వైద్యులు రాజేష్, భువనేశ్వరి, లావణ్య 473 మందికి వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అరణివిద్యానాథరెడ్డి, ఎంపీపీ మేకలసుబ్బలక్ష్మి, వైస్ ఎంపీపీ మునికృష్ణారెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు మణినాయుడు, గోపాల్‌రెడ్డి, ఉగ్గుమూడిగురునాథం, నాయకులు గురవయ్య, కారణిహరిబాబు, అజయ్ కుమార్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, తులసీరామ్, బాలాజీ, దేవదాసురెడ్డి, ఎంపీటీసీ రవి, ఎంపీడీవో నరసింహారావు, సీడీపీవో దేవకుమారి పాల్గొన్నారు.



నీర్పాకోటలో కళ్ల అద్దాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఆదిమూలం

జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోండి

నాగలాపురం: మండల కేంద్రంలోని కృష్ణాపురం గ్రామ సచివాలయంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని నిర్వహించారు. నాగలాపురం మండల కన్వీనర్ అపరంజిరాజు మాట్లాడుతూ ఆరోగ్య సురక్ష శిబిరాల ద్వారా పేదలందరికీ స్థానికంగానే నాణ్యమైన వైద్యం అందించడమే ప్రధాన లక్ష్యమన్నారు. శనివారం 320 మందికి వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మహేష్ రెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు చిన్నదొరై, ఎంపీపీ సింధూ శ్యామ్, వైస్ ఎంపీపీ కుమారి ఉదయ్ కుమార్ రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ మోహన్ మొదలియార్, ఎంపీడీవో పీకేఎం బాబు, తహసీల్దారు ప్రసన్న కుమార్, మహేంద్రన్, బికెబెడు సర్పంచ్ మదన్ మోహన్ రెడ్డి, నాయకులు కులశేఖర్ రెడ్డి, అర్పుదం, గిరి పాల్గొన్నారు.

142 మందికి వైద్య సేవలు

నారాయణవనం: ఆర్థిక స్థోమత లేక మెరుగైన వైద్య సేవలను పొందలేని పేదలకు వరంగా జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలతో సేవలందిస్తున్నట్టు తెలిపారు. మండలంలోని కసిమ్మిట్ట సచివాలయ పరిధిలో శనివారం వైద్య శిబిరం నిర్వహించారు. కసిమ్మిట్ట, బొప్పరాజుపాళ్యం పంచాయతీల వాసులు 142 మంది వైద్య సేవలు పొందినట్టు మండల వైద్యాధికారి దర్షిత్ రాజ్ తెలిపారు. అదేవిధంగా కసిమ్మిట్ట గ్రామంలో పది మందికి ఉచితంగా కంటి అద్దాలు అందజేశారు. ఎంపీడీవో కృష్ణమూర్తి, డాక్టర్ రాగసుధ, సీహెచ్‌వో శ్రీనివాసులు, సర్పంచ్‌లు శశికల, మునికుమారి, సచివాలయ కన్వీనర్ ఆరుముగం తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్ష..అందరికీ రక్ష



రోగులను పరీక్షిస్తున్న ఎమ్మెల్సీ సుబ్రమణ్యం

ఏర్పేడు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష, అందరికీ రక్ష అని ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం అన్నారు. వికృతమాలలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జగనన్న పేదల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించారని వివరించారు. అనంతరం రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి, జెడ్పీటీసీ తిరుమలయ్య, వైస్ ఎంపీపీ జమ్మళ్ల శ్రీనివాసులు, కో-ఆప్షన్ సభ్యుడు బత్తిశెట్టి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కూనాటి రమణయ్య యాదవ్, వైఎస్సార్ సీపీ నాయకులు రామ్మూర్తి, గురునాథం, మునిరత్నం నాయుడు, రామయ్య ఆచారి, దామోధరంరెడ్డి, మునిరత్నం పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో ప్రముఖులు



మహేశ్వర్‌రెడ్డికి జ్ఞాపిక అందజేస్తున్న అంజూరు తారక శ్రీనివాసులు



రామకృష్ణ మిషన్ పీఠాధిపతి సుహితానంద జీ మహరాజ్‌కు జ్ఞాపిక అందిస్తున్న ఆలయ చైర్మన్

శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని శనివారం పలువురు ప్రముఖులు వేర్వేరుగా దర్శించుకున్నారు. ఇందులో కలకత్తా శ్రీరామకృష్ణమిషన్ పీఠాధిపతి సుహితానంద జీ మహరాజ్, ఆయన శిష్యబృందం, మహానంది ఆలయ ధర్మకర్తమండలి చైర్మన్ కే.మహేశ్వర్‌రెడ్డి కుటుంబ సమేతంగా విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయదక్షిణ గోపురం వద్ద పాలక మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. పాలకమండలి సభ్యులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

ఐఐటీలో విరివిగా విద్యార్థుల రక్తదానం

ఏర్పేడు: మండలంలోని మేర్లపాక రెవెన్యూలో ఉన్న ఐఐటీ తిరుపతి ప్రాంగణంలో డైరెక్టర్ కేఎన్.సత్యనారాయణ, ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఐఐటీ తిరుపతికి చెందిన నేషనల్ సర్వీస్ స్కీమ్(ఎన్ఎస్ఎస్) వలంటీర్ల ద్వారా విద్యార్థుల నుంచి వంద యూనిట్ల రక్తాన్ని సేకరించారు. పలువురు ప్రొఫెసర్లు రక్తదాన ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో ఐఐటీ ఎన్ఎస్ఎస్ అధికారి మహేష్ పాల్గొన్నారు.



రక్తం ఇస్తున్న విద్యార్థులు

కేసుల పరిష్కారానికి రాజీయే రాజమార్గం



సమావేశంలో మాట్లాడుతున్న న్యాయమూర్తి

శ్రీకాళహస్తి: కేసుల పరిష్కారానికి రాజీయే రాజమార్గమని 12వ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎం.శ్రీనివాసులునాయక్ అన్నారు. పట్టణంలోని కోర్టు భవనంలో శనివారం రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. న్యాయమూర్తి మాట్లాడుతూ 21వ తేదీ జరిగే ప్రత్యేక లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని సూచించారు. రెవెన్యూ కేసులు, ఎల్ఏవోపీ కేసులకు సంబంధించి మాత్రమే జరుగుతాయని తెలిపారు. దీన్ని ఉపయోగించుకుని కేసుల నుంచి ఉపశమనం పొందాలన్నారు. ప్రత్యేక లోక్ అదాలత్ ద్వారా అధిక సంఖ్యలో కేసులు పరిష్కరించుకోవడానికి సహకరించాలన్నారు. దీర్ఘకాలికంగా పెండింగులో ఉన్న కేసులను కక్షిదారులను ఒప్పించి అధిక సంఖ్యలో పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు బేబీరాణి, కృష్ణప్రియ, ప్రభుత్వ న్యాయవాదులు దశరథరామిరెడ్డి, శేఖర్, తొట్టంబేడు, శ్రీకాళహస్తి తహసీల్దార్లు, కేవీబీపురం డిప్యూటీ తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

బైక్‌ను క్రేన్ ఢీకొని వ్యక్తి మృతి

రేణిగుంట: రేణిగుంట–పుత్తూరు మార్గం కేఎల్ఎం ఆస్పత్రి కూడలి వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడు మృతి చెందినట్లు గాజులమండ్యం ఎస్ఐ ధర్మారెడ్డి తెలిపారు. ఎస్ఐ కథనం మేరకు... ఏర్పేడు మండలం, రావిళ్లవారి కండ్రిగ గ్రామానికి చెందిన కె.నారాయణ(44), భార్య పుష్పలత(38) కలిసి ద్విచక్ర వాహనంలో వెళ్తున్నారు. జీవాగ్రం సమీపంలో వెనుక నుంచి క్రేన్ ఢీకొనడంతో నారాయణ కింద పడ్డాడు. తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. వెనుక కూర్చున్న భార్య పుష్పలత కాలుకు రక్తగాయమైంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తిరుపతి ఎస్వీ వైద్య కళాశాలకు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు. కాగా మృతునికి కుమార్తె, కుమారుడు ఉన్నారు. వ్యవసాయం చేసుకుని జీవనం సాగిస్తున్నారు. కళ్లెదుటే భర్త మృతి చెందడంతో భార్య పుష్పలత విలవిల్లాడిపోయారు. గుండెలు బాదుకుంటూ బోరున విలపించడం చూపరులను కలచివేసింది.

పోలీసుశాఖలో బదిలీలు

చిత్తూరు అర్బన్: చిత్తూరు పోలీసు శాఖలో పనిచేస్తున్న పలువురిని బదిలీ చేస్తూ అనంతపురం రేంజ్ డీఐజీ అమ్మిరెడ్డి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. చిత్తూరు వీఆర్‌లో ఉన్న కృష్ణమోహన్‌ను పలమనేరు రూరల్ సీఐగా, ఇక్కడ పనిచేస్తున్న అశోక్‌కుమార్‌ను చిత్తూరు వీఆర్‌కు బదిలీ చేశారు. చిత్తూరు వీఆర్‌లో ఉన్న ఏ హరిప్రసాద్‌ను శ్రీసిటీ ఎస్ఐగా నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు.

పోటెత్తిన భక్తులు

నాగలాపురం : మండల కేంద్రమైన నాగలాపురంలో ఉన్న టీటీడీ అనుబంధ వేదవల్లి సమేత వేదనారాయణ స్వామి ఆలయంలో పెరటాసి మూడో శనివారం ప్రత్యేక పూజలు చేశారు. స్వామి, అమ్మవార్లను విశేషంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు. సాయంత్రం ఉత్సవమూర్తులను సర్వాంగ సుందరంగా అలంకరించి ఊంజల్ సేవ చేపట్టారు.



ఎన్‌సీసీ షూటింగ్ పోటీల్లో విద్యార్థిని ప్రతిభ



హైస్కూల్లో లాస్యను సత్కరిస్తున్న ఉపాధ్యాయులు



తిరుపతిలో ఎన్‌సీసీ ఆఫీసర్ నుంచి మెడల్ అందుకుంటున్న లాస్య

వరదయ్యపాళెం: ఎన్‌సీసీ విభాగంలో జాతీయస్థాయిలో ఢిల్లీలో జరిగిన ఇండియన్ తల్ సైనిక్ క్యాంపు (టీఎస్‌సీ) షూటింగ్ పోటీల్లో వరదయ్యపాళెం హైస్కూల్‌కు చెందిన 9వ తరగతి విద్యార్థిని మన్నె లాస్య ప్రతిభ చూపింది. ఆమె ఆంధ్ర, తెలంగాణ డైరెక్టరేట్ నుంచి జేడీ విభాగంలో షూటింగ్‌లో పాల్గొంది. ఆమెను తిరుపతి ఎన్‌సీసీ ఆఫీసర్ సుబ్బరామయ్య ఘనంగా సత్కరించారు. అలాగే శనివారం సాయంత్రం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమణయ్య, వ్యాయామ ఉపాధ్యాయుడు బందిలకుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

జిల్లా స్థాయి పోటీలకు కిషోర్ రత్నం విద్యార్థులు





శ్రీకాళహస్తి : విద్యార్థులతో ఉపాధ్యాయులు, తొట్టంబేడు: విద్యార్థి వరుణ్‌ను అభినందిస్తున్న హెచ్‌ఎం

శ్రీకాళహస్తి: పట్టణంలోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన నియజకవర్గ స్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో అండర్ -14, అండర్ -17 విభాగంలో డాక్టర్ కిషోర్ రత్నం పాఠశాలకు చెందిన జె.భరత్, పి.ధీరజ్‌కుమార్, జె.ప్రేమ్ ప్రతిభ చూపి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. తిరుపతి నగరంలో నిర్వహించిన రోలర్ స్కేటింగ్ అండర్ 11విభాగంలో జె.కమలేష్ వెండి పతకం, అండర్-14 విభాగంలో అఖిలేష్ కాంస్య పతకం సాధించారు. వీరిని పాఠశాల డైరెక్టరు డాక్టర్ కృష్ణకిషోర్, వాసంతి కిషోర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కిరణ్‌కుమార్, మేనేజర్ దైవజ్ఞ ఆచారి, పీఈటీ రవికుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రీడా పోటీల్లో విద్యార్థి ప్రతిభ

తొట్టంబేడు(శ్రీకాళహస్తి): మండలంలోని పెద్ద కనపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న పి.వరుణ్ శనివారం కుప్పం మండలం చందం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ఆవరణలో నిర్వహించిన అండర్ -17 బాలుర విభాగంలో షూటింగ్ బాల్ పోటీల్లో ప్రతిభ ప్రదర్శించినట్లు ప్రధానోపాధ్యాయుడు పి సుబ్రహ్మణ్యం తెలిపారు. జిల్లా స్థాయిలో రాణించి రాష్ట్రస్థాయికి ఎంపికై న వరుణ్ అనంతపురంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఎంపికై న విద్యార్థిని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు ఎం. చెంగల్ రాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.

జీవాగ్రం కూడలిలో సరికొత్త బస్‌షెల్టర్

రేణిగుంట: స్వచ్ఛతా హి సేవ పిలుపు మేరకు మండలంలోని జీవాగ్రం కూడలి వద్ద ఖాళీ వాటర్ బాటిళ్లతో నిర్మించిన వినూత్న బస్‌షెల్టర్‌ను శనివారం మండల ఇన్‌చార్జి బియ్యపు పవిత్రారెడ్డి ప్రారంభించారు. వ్యర్థ వస్తువులకు అర్థం చెప్పే రీతిలో వినూత్నంగా ఆలోచించి వాడి పడేసిన ఖాళీ వాటర్ బాటిళ్లలో బస్‌షెల్టర్‌ను నిర్మించారు. అందులో ప్రయాణికులు కూర్చుని వేచి ఉండేందుకు వీలుగా వాడి పడేసిన టైర్లతో కుర్చీలను ఏర్పాటు చేశారు. సృజనాత్మక ఆలోచన సరళి ఉంటే ఇలాంటి కళాత్మక నిర్మాణాలు, ఆవిష్కరణలు అనేకం వెలుగుచూస్తాయని ఆమె సంతోషం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకుని డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి జువ్వల దయాకర్‌రెడ్డి, సర్పంచులు మునిశేఖర్‌రెడ్డి, నగేషం, పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, వైస్‌ఎంపీపీ సుజాత, ఎంపీటీసీ ఆనందరావు, రసూల్, అబ్దుల్ ఖదీర్, రఫీవుల్లా, జాన్‌బాబు, ఇరానీ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ తరగతులు ప్రారంభం

భాస్కర్‌రాజు ఎడ్యుకేషనల్ అండ్ హాస్పిటల్స్ రీసెర్చ్ సెంటర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచిత విద్యా నైపుణ్యాభివృద్ధి శిక్షణ తరగతులను ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో మండల ఇన్‌చార్జి బియ్యపు పవిత్రారెడ్డి ప్రారంభించారు. రేణిగుంటలోని రెండు ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 105 మంది విద్యార్థులకు 40 రోజుల శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు సంస్థ అధినేత సంగరాజు భాస్కర్‌రాజు, అశ్విని ఆమెకు వివరించారు. ఈ శిక్షణ ద్వారా విద్యార్థుల మేధాశక్తి 3వ తరగతి స్థాయిలోనే 10వ తరగతి పాఠ్యాంశాలు సులభంగా అభ్యసించగలిగే సామర్థ్యం అలవరుతుందని తెలిపారు. అనంతరం బుగ్గవీధి ప్రాథమిక పాఠశాలలోని మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నగేషం, పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, జువ్వల దయాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సుజాత, ఎంపీటీసీ సభ్యులు జువ్వల ధనంజయరెడ్డి, శశికిరణ్, ముస్లిం మైనారిటీ జిల్లా అధ్యక్షుడు రసూల్, ఎంఈవో ఇందిరాదేవి, ముస్లిం మైనారిటీ పట్టణ అధ్యక్షుడు రఫీవుల్లా, షబ్బీర్ అహ్మద్, ఖదీర్, ఇరానీ ఖాదర్, కృష్ణమూర్తి పాల్గొన్నారు.





ప్లాస్టిక్ వాటర్ బాటిళ్లతో నిర్మించిన బస్‌షెల్టర్, విద్యార్థుల సామర్థ్యాలను తెలుసుకుంటున్న బియ్యపు పవిత్రారెడ్డి

వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని కారణి, బుచ్చినాయుడుకండ్రిగ గ్రామాల్లోని ఆలయాల్లో వేంకటేశ్వరస్వామికి పెరటాశి మూడవ శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. స్వామిని గ్రామంలో ఊరేగించారు. గ్రామస్తులు టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఉదయం నుండి భజన కార్యక్రమం నిర్వహించారు. భక్తుల పండరి భజన ఆకట్టుకుంది.

